RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం | 02.05.2024
సంపుటి : 1 | సంచిక : 300 | పేజీలు : 4 | వెల : 5/-

## రాజ్యాంగమే నాకు ధర్మగ్రంథం



♦నేను బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడుతా
♦దళితు లు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లకు అండగా ఉంటా
♦ మతపరమైన ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చే ప్రసక్తి లేదు
♦కాంగ్రెస్ వస్తే రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంది
♦అల్లాదుర్గం లో బిజెపి భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ

మిగతా వార్త లోపల పేజీలో

# ప్రజా సేవకే నా జీవితం అంకితం



- 100 కోట్ల సొంత నిధులతో ట్రస్ట్ ఏర్పాటు
- గ్రూప్ 1,గ్రూప్ 2 పోటీ పరీక్ష విద్యార్థులకు ఉచిత కోచింగ్
- ప్రతి నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాలు, రూ.1 కే శుభకార్యాలు
- నూతన పారిశ్రామిక ప్రాంతాల విస్తృతి, ఉపాధి అవకాశాల కల్పన
- బీజేపీకి ఓటు వేస్తే ముస్లిం రిజర్వేషన్ రద్దు
- దేవుళ్ళ మీద ఒట్టేసి రైతులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి
- కెసిఆర్ ఒక గొప్ప విజన్ ఉన్న నాయకుడు

## మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ పి.వెంకట్రామిరెడ్డితో ప్రభాత సూర్యుడు చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావు ప్రత్యేక ఇంటర్వ్యూ



పొలిటికల్ డెస్క్ – ప్రభాత సూర్యుడు

"తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయనున్నట్లు మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ పి.వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో ప్రభాత సూర్యుడు చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావుతో పి.వెంకట్రామిరెడ్డి పలు ఎన్నికల కీలక అంశాలను ప్రస్తావించారు."

తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయనున్నట్లు మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ పి.వెంకట్రామిరెడ్డి అన్నారు. జిల్లాల కలెక్టర్గా ప్రజలకు ఎన్నో రకాల సేవలందించానని, నా సేవలను గుర్తించే బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్కే దక్కిందని, కెసిఆర్ చేసిన అభివృద్ధిలో తన పాలనా పరమైన సేవలున్నాయని పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో తాజాగా జరిగిన ఎన్నికల్లో ఆరు అసెంబ్లీ స్థానాలను బిఆర్ఎస్ గెలిచిందని, పటాన్చెరు, మెదక్ నియోజకవర్గాపై ప్రత్యేక దృష్టిసారించి మెదక్ పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలుస్తున్నామని అన్నారు.

### ట్రస్ట్ ఏర్పాటు..

100 కోట్ల సొంత నిధులతో ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్య, వైద్యంతో పాటు పది లక్షల భీమా కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్, స్వయం ఉపాధి, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలని కల్పిస్తామన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఫంక్షన హాల్ను ఏర్పాటు చేసి, పేదలకు రూ. 1 కే శుభకార్యాలు నిర్వహించుకొనే ఏర్పాటు చేస్తామన్నారు.

### నూతన పారిశ్రామిక ప్రాంతాల విస్తృతి

ఉమ్మడి మెదక్ జిల్లాలో కలెక్టర్ గా పని చేసిన అనుభవముతో ఇక్కడి ప్రాంత ప్రజలకు ఏంకావాలో ఒక స్పష్టత వుంది. ఉన్న పారిశ్రామిక ప్రాంతాలను మెరుగుపరుస్తూ.. మరిన్ని పారిశ్రామిక ప్రాంతాల విస్తృతికి కృషిచేస్తానని తెలిపారు.

### కాంగ్రెస్ నిజస్వరూపం బట్టబయలు..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం తేలిపోయిందని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మాయా మాటలు చెప్పి నమ్మ బలుకుతున్నారని విమర్శించారు. ఎంతోమంది ప్రజలు కరెంటు కష్టాలు అనుభవిస్తున్నారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలువనుందని తెలిపారు. రైతులకు 2 లక్షల రూపాయల ఋణ మాఫీ చేయలేక కనబడ్డ దేవుళ్లపై ఒట్టేసి దేవుళ్లను సైతం రెవంత్ రెడ్డి మోసం చేసున్నాడని అన్నారు.

### ముస్లింల ఉనికికే బీజేపీ ప్రమాదం

మతపరమైన రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకిస్తుందని, ముస్లిం 4% రిజర్వేషన్ రద్దుతో దేశంలోనే ముస్లిం మైనారిటీలు ప్రమాదంలో పడనున్నారని అన్నారు. బీజేపీకి ఓటేసి గెలిపిస్తే ముస్లిం మైనారిటీలతో సహా ఎస్సి, ఎస్టీ వర్గాలు సైతం రోడ్డున పడనున్నాయని చెప్పుకొచ్చారు.

### కెసిఆర్ గొప్ప విజన్ ఉన్న లీడర్

మల్లన సాగర్ ముంపు ప్రాంత కుటుంబాలను కెసిఆర్ గుండెల్లో పెట్టుకొని వాళ్ళ ప్రతి సమస్యను పరిష్కరించాడని, అలాంటి కెసిఆర్ను కొందరు తప్పుడు ప్రచారాలతో బద్నామ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా ఆర్అండ్ఆర్ కాలనీలు నిర్మించామని, ముంపు భాదితులకు పరిహారం ఇచ్చి ఆదుకొని, రిజర్వాయర్ల నిర్మాణం కోసమే భూసేకరణ చేశాం. నేడు ఈ రిజర్వాయర్ల ద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలో ముంపు గ్రామాల్లో కెసిఆర్కు మంచి మెజారిటీ వచ్చిందని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే పునరావృతం అవుతుందని ధీమావ్యక్తం చేశారు.